# ...... పల్లకీల మోత!

## శ్రీ పులికంటి కృష్ణారెడ్డి

ఎవరమ్మా అక్కడ ?
ఉగాది వెలుగులు ఉవ్వెత్తుగా లేచినట్లే లేస్తున్నాయి
మా అందరి గుండెల్లో మల్లెలు పూచినట్లే పూస్తున్నాయి
మోడు వారిన వృక్ష సంతతి మోసులెత్తి
ఒడుబోయిన జీవితాలకు ఆశావాదాన్ని మెత్తి
పల్లవిస్తున్నాయి ప్రజాస్వామ్య వ్యవస్థకు పల్లవిపాడుతూ!
వసంత లక్ష్మి చిలకపచ్చ చీర పైటగాలులు మందంగా
వీస్తున్నాయి
అందంగా అతిసూక్ష్మంగా ఆవరించిన అంధవిశ్వాసాల్లాగా!
కొత్త చివుళ్ళను ఒబ్బిడిగా మెక్కడం కోసం కోయిలలు
సన్నాయిస్వరనినాదంతో సాటిపక్షుల్ని మైమరపిస్తున్నాయి
పరభృతాలనిపించు కొంటున్నాయి.-
పాలక మన స్తత్వంతో !
ఊరికి ఉత్తరంగా పేరుకపోయిన స్వార్థాలకు ప్రతీకలుగా
ఉన్నవార మేడల్లా విస్తరించిన ఊడల మట్టి నీడల్లో
కత్తిగట్టి వదలిన మొనగాళ్ళ మెప్పుకోసం
నోరులేని కోళ్ళు హోరున పోరు కొనసాగిస్తున్నాయి
నోరున్నా తీరు తెలియని తిక్క మనుష్యుల్లాగా !
ఆలయప్రాంగణంలో ఆశావాదప్రసంగం పంచాంగశ్రవణం
సామాన్యుణ్ణి భవిష్యత్తులో ఊపుతూ ఊరట పరుస్తూఉంది
సవ్యంగా సాగుతున్నట్లే కనిపిస్తున్న ప్రగతిపథకాల్లాగా !
పాటక జనం పడిన పాట్లకు ప్రతిఫలంగా
గాదెలు నిండినట్లే గర్వపడుతున్నాయి -
అభ్యుదయాన్ని ఆలపించే కవి కంఠశోషలాగా !
ఈ వినూత్న శోభను విశ్వానికి విడమరచి
చెప్ప తలచిన వాళ్ళం
గమిస్తున్న ప్రగతి రహస్యాన్ని చుట్టి పరిభ్రమిస్తున్న
మొనగాళ్ళం
విప్లవంతో వియ్యమందిన వాళ్ళం
అభ్యుదయంపై ఆశలు పెంచుకొంటున్న వాళ్ళం
సంప్రదాయానికి సాగిలబడి మొక్కుతున్న వాళ్ళం
పర్వదినాన గర్వపడు సంప్రదాయాన్ని
సంతృప్తిగా మెక్కినాము
ఎవరమ్మా అక్కడ ?
కనుపించినట్లే కనుపిస్తున్నావు కనుమరుగైపోతున్నావు
వచ్చినట్లేవస్తున్నావు దూరదూరంగానేతారట్లాడుతున్నావు
చూస్తున్నట్లే చూస్తున్నావు రావడానికి సందేహిస్తున్నావు
ఎవరమ్మా అక్కడ ?

యుగాది నుండి ఉగాది లక్ష్మిని
బొట్టూ కాటుక పెట్టి పిలుస్తున్నాం
పిలిచిందే తడవు! అమెకేమీ కంటుపడదు
సరాసరి వస్తుంది సంబరాల్ని తెస్తుంది
ఇంటి ఆడపడుచుగా యింటింటిని అలరిస్తుంది
ఎదురుచూస్తున్నది ఆమె కొరకు
ఎలుగెత్తి వత్తి వత్తి ఆహ్వానాలు పలుకుతున్నదామెకొరకు
ఎందుచేతనో ఆమె జాడ కానరాలేదు యింతవరకు !
మా స్మృతి పథంలో, మా సంస్కృతీ విధంలో, గతంలో
మరొక్కరు ఈ తావులో తారట్లాడినట్లు దాఖలాల్లేవు !
ఎవరమ్మా అక్కడ ?
ఆఁ! నీవేనా ఉగాది లక్ష్మివి !!
పోల్చుకోలేని స్థితిలో, అవతారమే అర్థంకాని గతిలో
నిస్పృహల సెగల్లో నిర్వీర్య పరిధుల్లో నిస్సహాయ స్థితులో
తగులుకొని పరితపిస్తున్న తరుణీ !
పుట్టింటు అడుగూనటానికి పుట్టెడు నైరాశ్యాన్ని
మొగాన పులుముకున్న రమణీ !
నేటి నీ తీరుతెన్నులు అంతుపట్టక నీళ్ళు నములుతున్నాను
తామసం వద్దమ్మా ! పుట్టింటికి ఆడుబిడ్డ రాక ముద్దమ్మా !
రావమ్మా ! రా !! —
ఉన్నదానితో తృప్తిపడమను ఉద్బోధనలు తింటున్నవాళ్ళం
దరిద్రాన్ని కూడా వరంగా స్వీకరించి ధైర్యాన్ని నంజు
కొంటున్న వాళ్ళం
తలదాచుకోవడానికి తావులేకున్నా తలెత్తుకొని
తిరుగుతున్న వాళ్ళం
తాగడానికి నీళ్లు లేకున్నా సేద్యమే దేశ బాధ్యత అయినా
నిండు సముద్రాలకే నీళ్లు సరఫరాచేస్తున్న త్యాగమూర్తులం
రత్నాల తలపోతలతో రాళ్ళరప్పలమధ్య
రాయి తేలుతున్న వాళ్ళం
నికృష్టమైనబ్రతుకుల్లోకూడా నీతిని నెత్తికెత్తుకొన్నవాళ్లం
కష్టాల కడలి నీదడానికి కర్మ సిద్ధాంతాన్ని ఒంటపట్టించు
కొన్న వాళ్ళం
ఆడుబిడ్డను అనునయించలేని అశక్తులమని ఆవేదనపడకమ్మా
రావమ్మా ! రా !! —
నీవు వస్తున్న సంబరాన్ని చాటుకోవడానికి తలపుల
మాట ఎట్లున్నా
తల గడిగి పోసుకోవడానికి తల్లీపిల్లా బిందె చేతపట్టి
నిన్ననగా వెళ్లినారు - నిలువు కాళ్లమీద నిలబడినారు !

## అరుదైన మంచి పుస్తకాలు

కుటుంబరావు సాహిత్యం - మొదటి సంపుటం - రు 25
కొడవటిగంటిరచనల్నించి 'సామాజిక, రాజకీయ, ఆర్థికపరిణామాలు-అన్యోన్య ప్రభావాలు' అంశం ప్రాతిపదికగా ఏరికూర్చిన సంపుటం

కుటుంబరావు సాహిత్యం - మూడవ సంపుటం - రు 25
'బిడ్డల శిక్షణ, వ్యక్తిత్వ వికాసాలపై సామాజిక, చారిత్రక శక్తుల ప్రభావం' అంశం ప్రాతిపదికగా ఏరికూర్చిన కొడవటిగంటి రచనల సంపుటం

చదువు - కొడవటిగంటి కుటుంబరావు - రు 7
రెండు మహా ప్రపంచ యుద్ధాల నడిమి కాలంలో మారుతున్న విలువలకీ, మారని మనుషులకీ మధ్య ఏర్పడ్డ సంఘర్షణను శక్తివంతంగా చిత్రించిన నవల

వీరేశలింగం రచనలు - మొదటి సంపుటం - రు 16
సాహిత్య ప్రఖ్యాతి వహించిన కందుకూరి వీరేశలింగం స్వీయ చరిత్ర ప్రథమ భాగం ఫోటోలు, వ్యాఖ్యలు, వివరణలతో వెలువడిన సరికొత్త ఎడిషన్.

వ్యావహారిక భాషావికాసం-బూదరాజు రాధాకృష్ణ రు 12
భాష అంటే ఏమిటి? వ్యవహారికం అంటే ఏమిటి? అది ఎలా అభివృద్ధి చెందింది? మొదలైన అంశాన్ని శాస్త్ర స్థాయిలో చర్చించే ప్రామాణిక రచన

సాహితీ సుగతుని స్వగతం-తిరుమల రామచంద్ర - రు 9
సాహిత్యం, సంగీతం, దేశ విదేశాల్లో నాటక రచన, సాంస్కృతిక రంగాల పొలకల్ని తెలిపే వివేచనాత్మక వ్యాసాల సంపుటి

| | | |
|---|---|---|
| గోదాన్ | ప్రేమ్‌చంద్ | రు 16 |
| చిరస్మరణ | నిరంజన | రు 14 |
| ఓనమాలు | మహీధర రామమోహనరావు | రు 8 |
| రథచక్రాలు | ,, ,, | రు 12 |
| ఈ దారి ఎక్కడికి ? | ,, ,, | రు 12 |
| కొల్లాయి గట్టితేనేమి? | ,, ,, | రు 12 |
| అగ్నిగుండం | ,, ,, | రు 8 |

### త్వరలో

వీరేశలింగం రచనలు - రెండవ సంపుటం
(స్వీయచరిత్రము - ద్వితీయభాగము)
కుటుంబరావు సాహిత్యం - ఐదవ సంపుటం
(ప్రేమ, సౌందర్యం, సాంసారిక జీవిత యితివృత్తం)
తిలక్ కథలు
(మొత్తం కథలతో సరికొత్త ఎడిషన్)

## విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

చంద్రం బిల్డింగ్స్, విజయవాడ-520 004
బ్రాంచీలు విశాలాంధ్ర బుక్‌హౌస్, విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరు, హన్మకొండ, అనంతపురం


మంచినీళ్ల పంపు ముందర మురుగు కాలువ కంపు దగ్గర
వచ్చేసుంటారు ! —
కడగొట్టు బుడంకాయ, కానులివ్వందే కదలని గడుగ్గాయ
నీవు వసున్నావన్న సంబరంలో వాడికి వాడుగా వడి
వడిగా వెళ్లి
నిన్నగాక మొన్న నిలబడినాడు —
చౌక దుకాణం ముందర సరసంగా యిచ్చే సరుకుల
కొరకు
దుకాణం దరిదాపులకు చేరి ఉండవచ్చు యింత వరకు !
వాడి కంటే పెద్దవాడు వాడి వేడి భావాలు కలవాడు
వేప పూతకు తీపి పూతలు పూయాలని కలలుగంటున్న
వాడు
వేప పూతకై వెళ్లినాడు - ఎకాఎకిని రానే వస్తాడు !
దేశాన్ని తాకట్టు నుండి విడిపించుకోవడానికి
దేహాన్ని మాత్రం మిగిల్చుకొని —
సర్వస్వాన్ని ధారపోసుకొన్న నీ సోదరుడు-స్వాతంత్ర్య
సమరయోధుడు
'స్వతంత్ర భారత పౌరుడు'గా వినుతికెక్కిన గౌరవ
నీయుడు
అడపడుచు పుట్టింటికి వస్తున్నదన్న ఆనందంలో
ఆలి తాళిని తాకట్టుపెట్టడానికి హడావిడిగా వెళ్ళినాడు
తిరుగుముఖం పట్టే ఉంటాడు !
రావమ్మా ! రా !!
ఇంకా వెనుకాముందాడుతున్నా వెందుకూ !
నా మాట మీద నమ్మకం కుదరడంలేదా ?
ఇవికావు తల్లీ ఎన్నికల వాగ్దానాలు !
నాభి నుండి వెలువడిన నగ్నసత్యాలు !! —
వచ్చేస్తారు ! అందరూ వచ్చేస్తున్నారు !
ఉన్నంతలో సర్దుకపోయే సంస్కృతి మనది
తిన్నంతలో సంతృప్తిపడే సంస్కారం మనది
కలో గంజో కలిసే తాగుదాం !
కన్నబిడ్డను కట్టబెట్టడానికి కన్నతండ్రి కన్నగసాట్లు
పడతాడు.
కానీ కళ్యాణవేదిక ముందు నిలబడి కంట తడిబెట్టడు
పర్వదినాన గర్వపడే సంప్రదాయం మనది
ఎందుకమ్మా సందేహం? నీకొరకేగదా ఈ సందోహం !!
రావమ్మా రా !! —